






## చాకలి ఐలమ్మకు నివాళులు

బాన్సువాడ సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి). తెలంగాణ సాయుధ పోరాట యోదురాలు, స్వర్గీయ చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని తాడ్కోల్ రోడ్డులో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ,రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ శ్రీ కాసుల బాలరాజు ఈ కార్య క్రమములో పాల్గొన్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ప్రజాప్రతినిధులు, నాయకులు, రజక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులు తలుచుకుంటే ఏదైనా సాధ్యమే

సదాశివనగర్ సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి). విద్యార్థులు తలుచుకుంటే ఏదైనా సాధ్యమే ఏదైనా సాధించవచ్చు భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవచ్చు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ అధికారి షేక్ సలాం అన్నారు. సదాశివనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వెల్కమ్ పార్టీ నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమలు కేరింతలతో విద్యార్థిని, విద్యార్థులు సభా వేదికను ఉర్రుతలూగించారు. ఇక్కడ ఎఫ్ ఎ సి ప్రిన్సిపల్ గా పనిచేసిన ప్రస్తుత రామారెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు కాలేజీకి వస్తే తప్పకుండా పాస్ అవుతారు. క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. అదేవిధంగా సదాశివనగర్ మండల ఎంఈఓ యోసఫ్ మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థులు తలుచుకుంటే అసాధ్యమంటూ ఏమి లేదు ఏదైనా సాధించవచ్చు అని విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థుల్లో ఉత్తేజాన్ని కలిగించారు. కళాశాల ప్రిన్సిపల్ సింగం శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బావి భారత పౌరులే దేశ భవిష్యత్తుకు మార్గదర్శకులు కాబట్టి ఏదైనా సాధ్యం కావాలంటే విద్యార్థి దశ నుంచే మొదలవుతుంది కాబట్టి విద్యార్థినీ విద్యార్థులు సక్రమంగా కళాశాలకు వస్తే మంచి క్రమశిక్షణ తో పాటు చదువుకుంటే ఉన్నత స్థానంలో ఉంటారని అదేవిధంగా ఈ యొక్క ఉత్సాహాన్ని మీరు నిరంతరం కొనసాగించాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గువ్వ భూదేవి, కమిటీ మెంబర్ లావణ్య, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు .






## రోడ్డుపై బైఠాయించిన నాయకపోడు కులస్తులు

4

## ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు ఎస్‌హెచ్‌ఓ.. అటాచ్

3





## పాత పద్ధతి ప్రకారమే బస్సులు నడపాలని ధర్నా

3

## ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

రెంజల్, సెప్టెంబర్ 10 ( ప్రజాజ్యోతి ): రెంజల్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని మండలం లోని గల ఉపాధ్యాయులు అందరూ కలిసి ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా ఉపాధ్యాయులు అందరూ తమ తమ అనుభవాలను ఉపన్యాసాల రూపంలో తెలియపరిచారు. అనంతరం మండల స్థాయి ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఉపాధ్యాయులను ఎంఈఓ ఆంజనేయులు తాహసీల్దార్ శ్రావణ్ కుమార్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,కిషోర్, కాంప్లెక్స్ హెచ్ఎం ఆదినారాయణ, గెజిటెడ్ హెచ్ఎం రేఖ,ఈశ్వర్, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందల్వాయి సొసైటీలో రైతులకు యూరియా

ఇందల్వాయి మండల ( ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్. 10. ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో. సకాలంలో రైతులకు యూరియా అందించిన చైర్మన్ గోవర్ధన్ చుట్టుపక్కల గ్రామాల్లో గన్నారం మేఘన తండా. చంద్రాన్పల్లి. గండి తండా స్కూల్ తండా. ఇంతవరకు ఎలాంటి ఇబ్బందులు లేవని ఆయన అన్నారు ఇందల్వాయి సొసైటీ ద్వారా అందించిన. యూరియా ఇప్పటివరకు రైతులకు ఎలాంటి సమస్య లేదని చైర్మన్ అన్నారు. సకాలంలో వారికి అందవలసిన ఎరువులు అందిస్తున్నామని గోవర్ధన్ అన్నారు.

## డెమో పాస్ స్ప్రే ...



ఇందల్వాయి మండల( ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్. 10. ఇందల్వాయి మండలపరిధిలో గల ఆన్సన్ పల్లి గ్రామం లో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించి ఇంటింటికి తిరిగి నీరు నిలవగల ప్రాంతాలను గుర్తించి తొలగించడం జరిగింది. ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ క్రిస్టినా ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి జ్వరమునకు సంబంధించి రక్త పరీక్షలు కూడా చేయడం జరిగింది. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు గైకొనడం జరిగింది. 100 ఇండ్ల చుట్టూ గల పరిసర ప్రాంతాలలో డెమో పాస్ స్ప్రే చేయడం జరిగింది. ఇంటింటికి జ్వరం సర్వే ఆశా కార్యకర్తలచే నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ కార్యదర్శి అశ్వంత్,ఎం. ఎల్. ఎచ్. పి. లేయా,ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ, మలేరియా సభ్ యూనిట్ అధికారి రాజేందర్,ఆరోగ్య కార్యకర్తలు వెంకట్ రెడ్డి,మమత, ఇందిరా ఆశా కార్యకర్తలు భాగ్య, జుబేదా పాల్గొన్నారు

## సత్యశోధక్ పాఠశాల సహాయం

సిరికొండ: సెప్టెంబర్, 10 (ప్రజా జ్యోతి)వరద బాధితులకు సహాయం చేసిన సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాల.గత నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా గడ్కోల్ గ్రామంలో వాగు ఉధృతికి తీవ్రంగా నష్టం జరిగిన 35 కుటుంబాలకు సత్యశోధక్ పాఠశాల కరస్పాండెంట్ ఆర్ నర్సయ్య బుధవారం ఇంటింటికి వెళ్లి నిత్యావసర వస్తువులు పంపిణి చేశారు. నష్టపోయిన వారి కుటుంబాలకు ప్రతి ఒక్కరూ చేదోడువాదోడుగా సహాయం చేయాలని నరసయ్య అన్నారు. వరద బాధితులకు మూడు గ్రామాలలో సహాయం చేసిన సత్యశోధకు పాఠశాల కరస్పాండెంట్ ఆర్ నర్సయ్య ను పలువురు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాద్, కారోబార్ కాసుల సాయిలు, మాజీ ఎంపీటీసీ గంబీరావుపేట్ లింబాద్రి, మాచెర్ల భూషణ్ రెడ్డి, గడీల శ్రీనివాస్, పిట్ల కారల్ మార్క్స్, తాళ్ళపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పోటీలు విజయవంతం

కమ్మర్ పల్లి సెప్టెంబర్ 10, ( ప్రజా జ్యోతి) కమ్మర్ పల్లి మండలం అమీర్‌నగర్ గ్రామంలో నిర్వహించిన మండల స్థాయి అంతర్ పాఠశాల క్రీడలు ఘనంగా ముగిశాయి. మూడురోజుల పాటు జరిగిన ఈ క్రీడల్లో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు విభిన్న క్రీడల్లో తమ ప్రతిభను చాటారు . వాలీబాల్, కబడ్డీ,ఖోఖో,( అండర్ ) 14-17- సంవత్సరాల బాల బాలికలు ఆటలు నిర్వహించగా,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి హాజరయ్యారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని, ఓటమి గెలుపులు సహజమని,క్రీడాస్ఫూర్తి మరింతగా పెంపొందించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభను వెలికితీసే వేదికగా ఇటువంటి క్రీడోత్సవాలు ఉపయోగపడతాయనిగ్రామీణ ప్రాంతాల్లోనూ మంచి ఆటగాళ్లు తయారవుతున్నారని



అన్నారు. ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సాహం అందిస్తుంది అన్ని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, పడిగేల ప్రవీణ్, ఎంఈఓ, ఆంధ్రయ్య,ఆర్గనైజేషన్ సభ్యులు, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,పి. టి,లూ, ఉపాధ్యాయులు,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కుప్పల గంగాధర్, ఉపాధ్యక్షులు క్యాతం రాజేందర్, గ్రామ కమిటీ సభ్యులు, గ్రామస్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

## మద్యం తాగి వాహనాలు నడపరాదు

**ఎస్సై ఎండి షరీఫ్**

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 10( ప్రజా జ్యోతి). డిచ్పల్లి మండలం నాగపూర్ గేటు వద్ద ఎస్సై షరీఫ్ ఆధ్వర్యంలో సోమవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా. ధర్మారం గ్రామానికి చెందిన గుర్రాల నర్సయ్య మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడగా, అతన్ని చెక్ చేయగా మోతాదుకు మించిన మద్యం సేవించినట్లు తేలింది. బుధవారం నిజామాబాద్ న్యాయస్థానం ముందు హాజరుపరచగా సెకండ్ క్లాస్ మిస్టేక్ మందు తాగి వాహనం నడిపినందుకు మూడు రోజుల జైలు శిక్ష విధించారని ఎస్సై ఎండి షరీఫ్ తెలిపారు. ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసులు తనిఖీ చేసినప్పుడు వారికి సహకరించాలని అన్నారు. వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలి. లైసెన్స్ బండి కాగితాలు అడిగినప్పుడు చూయించాలని వాహనదారులకు తెలిపారు.

## వరిలో నీటి యాజమాన్య పద్ధతులపై అవగాహన

మాక్లూర్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి ). మాక్లూర్ మండలంలోని గుత్పా గ్రామం కమ్యూనిటీ భవనంలో బుధవారం డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరి పంటలో నీటి యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధి మధు మాట్లాడుతూ. రైతులకు డిఎస్ఆర్ పద్ధతి, తడి పొడి విధానం, డ్రమ్ సీడర్ పద్ధతి గురించి వివరించారు. ఈ పద్ధతుల ద్వారా వరి సాగులో కూలీల కొరతను అధిగమించి తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు.

## లక్షల చెక్కు అందించిన ప్రతాపరెడ్డి

ఇందల్వాయి మండల( ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్. 10. ఇందల్వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గుర్రాల ప్రశాంత్. గత సంవత్సరం, 8/9/2024. యాక్సిడెంట్లు గా డెత్ అయిన సంగతి అందరికీ తెలిసిందే. ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంకులో.500. అకౌంట్ కు ఇన్సూరెన్స్ ఖాతా తీయడమైనది. 500 తెలంగాణ గ్రామీణ బ్యాంకు ద్వారా ఇన్సూరెన్స్ క్లెయిమ్ నామ్ ని అయినా. గుర్రాల రవళి కి ఈరోజు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ హెడ్ ఆఫీస్ లో ఈరోజు చైర్మన్ ద్వారా 10 లక్షల చెక్ అందుకోవడమైనది. గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నాగరాజ్ మాట్లాడుతూ. పేద ప్రజలకు మా బ్యాంకు అందుబాటులో ఉంటుందని. మేనేజర్ అన్నారు ఖాతాదారులకు తెలియజేయునది ఒకటే. మీ డబ్బు జాగ్రత్త చేసుకోవడానికి మీకు అందుబాటులో ఉన్నది తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ కె ప్రతాపరెడ్డి. రీజినల్ మేనేజర్ రంజిత్ వారణాసి. సీనియర్ మేనేజర్ అజయ్ అనిల్. బ్రాంచ్ మేనేజర్ ఎల్లారెడ్డిపల్లి సిరికొండ నాగరాజ్ పాల్గొన్నారు




## సిరికొండ మండలానికి 11 మంది జి పి ఓ లు



సిరికొండ మండలానికి 11 మంది జి పి ఓ లు.బుధవారం మండల కార్యాలయంలో తహసిల్దార్ ఆర్ రవీందర్ రావు, ఎంపీడీవో కె ఆర్ మనోహర్ రెడ్డి నూతనంగా వచ్చిన 11 మంది జి పి ఓ లతో సమావేశమై, వారికి కేటాయించిన గ్రామం గూర్చి వివరించి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చే సూచనల మేరకే పనులు చేసుకోవాలని జిపిఓలకు సూచించారు. పంచాయతీ కార్యదర్శులు జిపిఓలు కలిసి పనులు చేసుకోవాలని వారికి సూచించారు. జిపిఓలకు ఇచ్చిన గ్రామాల వారిగా వివరాలు ఈ క్రింద ఈ విధంగా ఉన్నాయి. మాణిక్యం సిరికొండ. నవీన్ పెద్ద వాల్గోట్ చిన్న వాల్గోట్ పోత్నూర్. లోకేష్ మైలారం. రాకేష్ రావుట్ల. సిజుద్దీన్ తూంపల్లి. ఉదయ్ గడ్కోల్. లింబాద్రి నర్సింగ్ పల్లి న్యావనంది కుర్దుల్ పేట్. జాషువా కొండూర్. కళ్యాణ్ కొండాపూర్. అన్వేష్ రామడ్గు హుస్సేన్ నగర్. లక్ష్మణ్ పాకాల. ఈ విధంగా జిపిఓలకు గ్రామపంచాయతీలను ఇవ్వడం జరిగింది.

## యువతరం యూత్ ఆర్థిక సహాయం

ఇందల్వాయి మండల ( ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్. 10. ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో చావు బ్రతుకుల్లో మాదరి నర్సింలు కొట్టుమిట్టలాడుతూ. బుధవారం తుది శ్వాస విడిచారు. మృతుడు కుటుంబం గత కొన్నేళ్లుగా. దీన అవస్థ పరిస్థితిలో జీవనం కొనసాగించారు. ఇంటికి ఉన్న ఒక దిక్కు కోల్పోవడంతో కుటుంబంలో విషాదాలు మేల్కున్నాయి. దీంతో యువకులు చలించి వారికి తోచిన సహాయాన్ని వారికి కూతురికి అందజేశారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు ఈ కార్యక్రమంలో కుల పెద్ద మనుషులు యువకులు పాల్గొన్నారు

## రజాకారులను గడగడలాడించిన ఐలమ్మ

సిరికొండ :సెప్టెంబర్, 10 (ప్రజా జ్యోతి). సిరికొండ మండలం చిన్న వాల్గోట్ గ్రామంలో చాకలి ఐలమ్మ 40 వర్ధంతిని బుధవారం నిజామాబాద్ రజక ఐక్యవేదిక యువజన కమిటీ ప్రధాన కార్యదర్శి బండి నరేష్ ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రజాకారుల గుండెల్లో దడ పుట్టించిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, పోరాడి తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పుల వనిత తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ అని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత, తెలంగాణ ఉద్యమకారిణి, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ఆత్మగౌరవానికి మహిళ చైతన్యానికి ప్రతీక గా చిట్యాల ఐలమ్మ, ఆమె పోరాటం చేసినట్లుగా తనను ఆదర్శంగా తీసుకొని నడవాలని అన్నారు. కార్యక్రమంలో కొండూరు రజక సంఘం సభ్యులు రాము గంగాధర్ చిన్న గంగాధర్ అశోక్ నితిన్ సాయి తదితరులు ఉన్నారు



## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆధ్వర్యంలో రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సొప్పరి వినోద్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. కార్యక్రమంలో రూరల్ యువ నాయకుడు ఉమ్మాజి నరేష్ పడకల్ శ్రీధర్ పురుషోత్తం మోపాల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ మరియు యూత్ నాయకులు అరుణ్ ప్రసన్న కాంగ్రెస్ నాయకులు యువజన సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 10 (ప్రజా జ్యోతి). ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆదేశంతో ఇందిరా మహిళలకు భూమి పూజ.నిజామాబాద్ నగరంలో నీ 1వ డివిజన్ కాలూర్ లో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఆదేశనుసరం కాలూర్ మాజీ సర్పంచ్ అగ్గు భోజన్న ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర ఏఎంసి చైర్మన్ ఫోరమ్ అధ్యక్షులు ముప్పా గంగా రెడ్డి, పీసీసీ డెలిగేటు శేఖర్ గౌడ్ ఇద్దరు కలిసి లబ్ధిదారులతో ఇందిరమ్మ ఇండ్ల కు భూమి పూజ చేశారు. బుధవారం ఏడుగురు లబ్ధిదారుల స్థలాల్లో భూమి పూజ చేసి ముగ్గు పోయడం జరిగింది. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడే పేదవారికి కాలూరులో ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి కి రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి మేము ఎప్పుడు రుణపడి ఉంటామని అన్నారు. కార్యక్రమం లో మాజీ సర్పంచ్ అగ్గు భోజన్న, ఏఎంసి డైరెక్టర్ ఎన్నం భాగరెడ్డి, కోర్వ శ్రీను, ధర్మారెడ్డి, నరేందర్,బి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

బాన్సువాడ ఆర్ సి 10 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి). బాధితులకు రామకృష్ణ మిషన్ బేలూరు మట్, వెస్ట్ బెంగాల్ మరియు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం బీర్కూరు గ్రామంలో 10 మందిజ్ బాధితులకు నిత్యవసర సరుకులను సుమారు విలువ రూ.3125/- విలువగల కిట్లను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కే సాయి భుజంగరావు, ఎంపీడీవో మహబూబ్, సూపరిండెంట్ భాను ప్రకాష్ నయాబ్ తాసిల్దార్ రవికుమార్, గిర్ధవర్ విజయ్ కుమార్, గ్రామ కార్యదర్శి గంగారాం మరియు బీర్కూర్ మండల మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు

## బదిలీ అయిన సిబ్బందిని సత్కరించిన తహసిల్దార్

భిక్కనూరు సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి) . భిక్కనూరు పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది గ్రామ పలనా అధికారులుగా పదోన్నతి పొంది బదిలీ పై వేరే మండలాలకు వెళ్తున్న రాజు, బాలరాజు, రంజిత్, స్వామి, వంశీ లను తహసిల్దార్ సునీత దేవి వారిని శాలువా తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గిర్ధవర్ బాలయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## 12 న జగద్గురు నరేంద్ర చార్యాజీ రాక

జుక్కల్ రూరల్ సెప్టెంబర్ 10 శ్రీ విభూషిత్ జగద్గురు రామానంద చార్య శ్రీ స్వామీ నరేంద్ర చారిజీ ఈనెల 12న శుక్రవారం నాడు జుక్కల్ మండలంలోని దోచుపల్లి బంగారపల్లి తెలంగాణ ఉప పీఠానికి రానున్నారని తెలంగాణ ఉపపీఠ సేవా సమితి ఒక ప్రకటనలో తెలిపారు సెప్టెంబర్ 12న శుక్రవారం 13 శనివారం రెండు రోజులు సమస్య మార్గదర్శనం దర్శన భాగ్యం కార్యక్రమం ఉంటుందని దీనితో పాటు 12వ తేదీ ఉపసాక్ దీక్ష 13వ తేదీ న సాదక్ దీక్ష ఉంటుందని ఇప్పటికే సేవా సమితి మరియు భక్తులు కరపత్రాలు పంపిణీ కూడా పత్రాలు అతికించడం ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది అన్నదానం తో పాటు ఉపపీఠంలో భక్తులను సకల సౌకర్యాలు సేవాసమితి ఏర్పాట్లు చేస్తుంది కాబట్టి భక్తులు వేలాది మంది పాల్గొని ఉదయం తొమ్మిది గంటల నుండి ప్రారంభమయ్యే భక్తి స్వామీజీ దర్శన భాగ్యం పొందాలని సేవాసమితి కోరింది,

## అంగన్వాడీ కేంద్రంలో ప్రాజెక్టు అధికారి స్వరూప

గాంధారి సెప్టెంబర్10 (ప్రజాజ్యోతి). గాంధారి మండలంలోని అవుసులకుంట తిప్పారం తండా, తిప్పారం గ్రామం తో పాటు మండల కేంద్రంలోని పలు అంగన్వాడీ కేంద్రాలను ప్రాజెక్టు అధికారి స్వరూప బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ%ొ% కేంద్రాల్లో ఉన్న సరుకుల భద్రతపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లల ఫేస్ క్యాప్చర్స్ మరియు ఆధార్ నమోదు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. చిన్నారులు పాడే పాటలు, ఆటలపై ఆమె ఆరా తీశారు. ఈ పర్యటనలో పర్యవేక్షకురాలు వినోదిని వెంట ఉన్నారు.



# పాత పద్ధతి ప్రకారమే బస్సులు నడపాలని ధర్నా




రెంజల్, సెప్టెంబర్ 10 ( ప్రజాజ్యోతి) : రెంజల్ మండలం సాటపూర్ చౌరస్తా లో బుధవారం ఆర్టీసీ బస్సు ముందు సాటాపూర్ గ్రామస్తులు ప్రయాణికులు, కాలేజీ పిల్లలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఏకార్ పాషా మాట్లాడుతూ గతం నుండి ఆర్టీసీ యాజమాన్యం ప్రయాణికులు, కాలేజీ పిల్లల సౌకర్యార్థం దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ యజమాన్యం బస్సులను సాటాపూర్ సంత రోడ్ రిక్వెస్ట్ స్టాప్ నుండి నడిపే వారని ప్రయాణికులు, కాలేజీ పిల్లలు గుర్తు చేశారు. ప్రస్తుతం నూతనంగా నిర్మించిన బైపాస్ కొత్త రోడ్డు ద్వారా బస్సులు నడపడం వలన ప్రయాణికులు, కాలేజీ పిల్లలు సమయానికి కాలేజీ కి చేరుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదురుకోవల్సి వస్తుందని ముఖ్యంగా మహిళలు గ్రామం లోపలి నుండి చౌరస్తా కు వచ్చి బస్సును చేరుకోవడని నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. సాటాపూర్, సంత చౌరస్తా రిక్వెస్ట్ స్టాప్ మీదుగా యధావిధిగా ఆర్టీసీ బస్సులు నడపాలని కోరారు. బోధన్ ఆర్టీసీ డిపో మేనేజర్ వివరణ కోరగా సానుకూలంగా స్పందించి సాటపూర్, సాటాపూర్ సంత చౌరస్తా రిక్వెస్ట్ స్టాప్ మీదుగా యధావిధిగా బస్సులను నడుపుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో, హాజీ ఖాన్, శంషాద్దిన్, సహిద్, కాలేజీ పిల్లలు, ప్రయాణికులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తి చాకలి ఐలమ్మ



భిక్కనూరు సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి). బిక్కనూరు మండలంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు భరత్ రాజ్ చాకలి ఐలమ్మ 130 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ...భూమికోసం ,భుక్తి కోసం, వెట్టి చాకిరి, విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి చాకలి ఐలమ్మ అని నిజాం నవాబులకు తొత్తులైన భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయిధ పోరాటంలో తన ఇంటిని కార్యాలయంగా మార్చిన వీర వనిత అని, గ్రామస్తులు సహకారంతో దొరల అహంకారాన్ని అణిచివేసిందని తెలిపాడు . ఈ కార్యక్రమంలో వినయ్ ,నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం రాజంపేట ఎస్‌హెచ్ఓ, ఇద్దరు హెూంగార్డులపై కఠిన చర్యలు

రాజంపేట సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి). రాజంపేట మండల కేంద్రంలో ఆదివారం జరిగిన గణేష్ నిమజ్జన సందర్భంగా విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం, అలసత్వం ప్రదర్శించిన కారణంగా రాజంపేట ఎస్‌హెచ్ఓ ఆర్. దత్తాద్రి గౌడ్‌ను ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేసినట్లు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ తెలిపారు. ప్రస్తుతం వీఆర్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ఎన్. రాజును రాజంపేట ఎస్‌హెచ్‌ఓగా నియమించారు. అదేవిధంగా, దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డ్ ఎన్. మోగులయ్య (%ఎ+%-655) ఆగస్టు 25వ తేదీ నుండి ఎలాంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరై రాజకీయ కార్యకలాపాలలో పాల్గొన్నట్లు అందిన నివేదికల ఆధారంగా ఆయనను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఇక కామారెడ్డి గణేష్ నిమజ్జన సందర్భంగా బందోబస్తు డ్యూటీకి నియమించబడిన హెూంగార్డ్ ఇ. సత్యనారాయణ (%ఎ+%-715) ముఖ్యమైన బాధ్యత నుండి గైర్హాజరు కావడంతో ఆయనను కూడా విధుల నుండి సస్పెండ్ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, గైర్హాజరు ప్రవర్తన పట్ల కఠిన శాఖా చర్యలు తప్పవని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ప్రతి ఒక్కరు తమ విధులు నిబద్ధతతో నిర్వహించాలని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.




## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



సదాశివనగర్ సెప్టెంబర్10 (ప్రజాజ్యోతి) . సదాశివనగర్ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 40 వర్ధంతి వేడుకలను రజక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు కొత్త ఇంటి నర్సింలు, ఇస్త్రీ రాజయ్య, సభ్యులు పొన్నం రాజయ్య, దుబ్బాక ఆశన్న, బంధాల రాజు, బాయ్కాడి సాయిలు, సాయిలు, జి.రాజయ్య, నడిపొల్ల సాయిలు, పున్నం లింగం, ఉడతల సాయిలు, ఎంపేట సాయిలు, ఏం పేట హనుమాన్లు, ఉడతల గణేష్, నడిపి సాయిలు, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ వర్ధంతి

సదాశివనగర్ సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి). సదాశివనగర్ మండల కేంద్రంలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రావు ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతు.. తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పనిచేసిన వీరనారి వనితగా గుర్తింపు పొందారన్నారు. వెట్టి చాకిరీ చేపించుకునే భూస్వాములకు, నిజాం సైన్యం కు వ్యతిరేకంగా పోరాడిన మహిళా నాయకురాలుగా గుర్తింపు పొందారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో చాకలి ఐలమ్మ తెగువను ధైర్య సహసాలను స్ఫూర్తిగా తీసుకొని సబ్బండవర్ణాలు ఉద్యమించారని గుర్తు చేశారు. భవిష్యత్తులో బీసీల హక్కుల కోసం కూడా చాకలి ఐలమ్మ పోరాటంను ఆదర్శంగా తీసుకొని పోరాడి మన హక్కులు సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల నాయకుడు రాజయ్య, మోషన్ పూర్ దత్తన్న, నర్సింలు, రాజయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మార్పు తెచ్చే వారే ఉత్తమ ఉపాధ్యాయులు : మండల విద్యాధికారి రాజగంగారెడ్డి



భిక్కనూరు సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి). భిక్కనూరు మండలంలో బుధవారం గురుపూజోత్సవ మహోత్సవాన్ని పురస్కరించుకొని రైతు వేదికలో మండల విద్యాధికారి రాజగంగారెడ్డి అధ్యక్షతన ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.."విద్యార్థిలో నీ చీకటిని తొలగించు వారే గురువు అని ,విద్యారంగంలో అసాధారణమైన సేవలు అందించే వారే ఉత్తమ ఉపాధ్యాయులు" అని విలువలు కలిగిన వ్యక్తిగా తీర్చిదిద్దే అవకాశం ఒక్క ఉపాధ్యాయుడికి మాత్రమే ఉంటుందని, అటువంటి18 ఉత్తమ ఉపాధ్యాయుల లను సన్మానించే సదవకాశం వచ్చినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మున్ముందు మరింత నాణ్యమైన విద్యా, బోధనలు సులభమైన పద్ధతిలో అందించాలని సూచించాడు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సునీత దేవి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ మధ్య చంద్రకాంత్ రెడ్డి ,మరియు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్డుపై బైఠాయించిన నాయకపోడు కులస్తులు

**కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలంటూ డిమాండ్**

**సంఘటన స్థలానికి సబ్ కలెక్టర్**

**సబ్ కలెక్టర్ హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు**



నిజాంసాగర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 10. ఆదివాసీ నాయకపోడు కులస్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని నాయకపోడు కులస్తుల ఆధ్వర్యంలో బుధవారం రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు మెట్ట పెంటయ్య మాట్లాడుతూ.. తమకు పూర్వం ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చారని ఇప్పుడు పత్రాలను జారీ చేయడం విషయంలో అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులు ఆదర్శ, నవోదయ, గురుకుల పాఠశాలలో ప్రవేశాలు పొందలేకపోతున్నారని, ఉద్యోగాల విషయంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మండిపడ్డారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఈ విషయం తెలియడంతో మెట్ట పెంటయ్యతో ఫోన్ లో మాట్లాడి మీ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యను పరిష్కరించే విధంగా చేస్తానని ధర్నా విరమించుకోవాలని కోరారు. అనంతరం అక్కడి నుంచి తహసిల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సంఘటన స్థలానికి చేరుకొని నాయకపోడు కులస్థుల సమస్యలను తెలుసుకున్నారు. సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి మార్గం చూపుతామని హామీ ఇచ్చారు. అనంతరం సబ్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేసే నిరసనను విరమించుకున్నారు.

## చాకిలి ఐలమ్మ వర్ధంతి



ప్రజా జ్యోతి బీర్కూర్ సెప్టెంబర్10.. బీర్కూరు మండలం లో బుధవారం రోజున,భూమి కోసం, భూక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాటం చేసిన, చాకిరీ ఐలమ్మ వర్ధంతి, బరం ఎడగి గ్రామంలో జరుపుకోవడం జరిగింది, ఈ సందర్భంగా ఆవిడ చిత్రపటానికి పూలమాల వేసి, పండ్లు ఫలహాలు జనాలకు పంచడం జరిగింది.రాజక సంగం అధ్యక్షులు సాయిలు, గంగారం, సురేష్, నాగు, సాయిలు, లక్ష్మణ్, సభ్యులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రేంజర్ల అనిల్, శ్రీనివాస్, అశోక్, అమృత్ బీర్ గొండ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

కామారెడ్డి రూరల్ 10 సెప్టెంబర్ ప్రజా జ్యోతి. కామరెడ్డి మండలంలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో కామారెడ్డి మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేయడం జరిగింది మాట్లాడుతూ గురువు అనేవాడు అన్ని రంగాలలో స్థిరింప చేసేవాడు కావున మన గురు స్థానం అనేది పిల్లలకు మంచి విద్య బోధన అందించి ఉన్నత శిఖరాలను అధిరోహించేటట్టు మంచి స్థానంలో ఉండేటట్టు మీరు పిల్లలకు మంచి విద్య బోధన అందించి వాళ్ళ భవిష్యత్తును ఉన్నత స్థానంలో ఉంచాలని కోరారు ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఎమ్మెల్సీ సిబ్బంది పాల్గొన్నారు ఇంతటి వర్షంలో కూడా సుమారు 65 మంది ఉపాధ్యాయులకు సన్మానం చేయడం చాలా గొప్ప విషయం ఎందుకు సహకరించిన మండల విద్యాశాఖ అధికారి ఎల్లయ్య గారికి మండలంలోని అన్ని కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు మరియు దీనికి సహకరించిన మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు

## చాకలి ఐలమ్మ వర్ధంతి

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 10. బుధవారం బాన్సువాడ లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులుఅర్పించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రైతు బంధు సమన్వయ సమితి మాజి అధ్యక్షులు డాక్టర్ అంజిరెడ్డి ఆయన మాట్లాడుతు తెలంగాణ మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారి పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ఏంతోమంది మహిళాలకు ఆమె పోరాడిన విదానం ఎంత మందికి మహిళాలకు పోరాట స్ఫూర్తినిచ్చింది అన్నారు, ఈ కార్యక్రమంలో నార్ల రత్నకుమార్. ఎర్రవట్టి సాయిబాబా. రమేష్ యాదవ్ మొచి గణేష్. సాకాలి మహేష్ సాకాలి సాయిలు. గాండ్ల కృష్ణ శివసూరి. మహేష్. సంజయ్. గోపి.శంకర్, ఇషాక్,నాగనాథ్,కొండని రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ వర్ధంతి

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 10. భారతీయ జనతా పార్టీ బుధవారం బాన్సువాడ పట్టణంలోని చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఐలమ్మకు పువ్వులమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి మాట్లాడుతూ. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి మహిళలోకానికి స్ఫూర్తి నిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు ఈ దేశంలో ఉన్న మహిళలందరూ చాకలి ఐలమ్మ ను ఆదర్శంగా తీసుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ కిసాన్ మర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి మాజీ అసెంబ్లీ కన్వీనర్ చిదుర సాయిలు దాకయ్య బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్ గుడుగుట్ల అనిల్ రామకృష్ణ. బిజెపి నాయకులు కొండని గంగారం శంకర్ సాయి రెడ్డి, భూమేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై అవగాహన

గాంధారి సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి). గాంధారి మండలంలోని గౌరారం కలాన్ గ్రామంలో ఉత్నూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. రోగాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ శిబిరంలో ఎం ఎల్ హెచ్ పి మహేశ్వరి, ఏఎన్ఎంలు అన్నపూర్ణ, సరిత, ఆశా కార్యకర్తలు సునీత, ప్రమీల, ముక్తా భాయ్, మౌనిక పాల్గొని సేవలందించారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

గాంధారి సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి). గాంధారి మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహం వద్ద చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, మాజీ ఎంపిటీసీలు తూర్పు రాజులు, కామెల్లి బాలరాజ్, ఎస్.ఐ. ఆంజనేయులు, మాజీ కోఆప్షన్ మెంబర్ ముస్తఫా, నాయకులు గాండ్ల లక్ష్మణ్, సంఘని బాబా, గడ శంకర్, బొమ్మని బాలయ్య, మదర్, అశోక్ రెడ్డి, పత్తి సాయిలు, తూర్పు సంతోష్, రజక సంఘం మండల అధ్యక్షుడు కృష్ణ, సంఘం నాయకులు శ్రీనివాస్, సాయిలు, సురేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



గాంధారి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి). గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ గ్రామంలో బుధవారం రోజు చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు కలిసి ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ పెద్ద విట్టల్ రెడ్డి, అఖిల్ పటేల్, సర్పంచ్ బాల్ రాజ్, వి.డి.సి. వైస్ చైర్మన్ శబర్, చాకలి కిషన్, సందీప్, గడ్డమీది శ్రీకాంత్, కాశీరాం, బాలకిషన్, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహన నడిపిన వ్యక్తికి జైలు శిక్ష.

భిక్కనూరు సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి). బిక్కనూరు మండలం మోటార్ పల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు వాహనాల తనిఖీ చేస్తుండగా మద్యం తాగి వాహనాన్ని నడిపి పోలీసులకు పట్టు పడ్డాడు. బుధవారం కోర్టులో హాజరుపరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చంద్రశేఖర్ వెయ్యి రూపాయల జరిమానా తో పాటు,రెండు రోజుల జైలు శిక్ష వేస్తూ తీర్పునిచ్చినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు పాటించకుంటే కఠిన శిక్షలు తప్పని హెచ్చరించారు

## కూలిన ఇళ్లను పరిశీలించిన ఎంపీడీవో

నిజాంసాగర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 10. నిజాంసాగర్ మండలంలో బుధవారం ఎంపీడీవో గంగాధర్ పర్యటించారు. ముందుగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఆఖరి ఓటర్ జాబితాను పోలింగ్ బూత్‌ల వారీగా పబ్లిష్ చేశారు. అనంతరం ఆరేపల్లి, చిన్న ఆరేపల్లి గ్రామాలలో సందర్శించారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కూలిపోయిన ఇళ్లను పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి, మెనూ ప్రకారం భోజనం అందించాలని అంగన్వాడి నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు, అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు.





# యూరియా పంపిణీ

రామారెడ్డి సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి). రామారెడ్డి మండల కేంద్రంలో గత సంవత్సరం వేసిన పంటలకు గాను మండల కేంద్రానికి కేటాయించిన యూరియా సుమారు 2024 - 25 సంవత్సరానికి ఖరీఫ్ సీజన్ కు గాను 15250 ఎకరాలు పంటలు వేయగా యూరియా పంపిణీ 1250 మెట్రిక్ టన్నులు పంపిణీ జరిగింది. అదే ఈ 15385 ఎకరాలు పంటలు వేయగా ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ కు గాను రైతులు వేసిన పంటలు 1222 మెట్రిక్ టన్నులు పంపిణీ జరగగా, బుధవారం మరో సుమారు 100 మెట్రి టన్నులు యూరియా పంపిణీ చేయడం జరిగిందని గత సంవత్సరంతో పోలిస్తే ఖరీఫ్ సీజన్ లో యూరియా పంపిణీ జరిగిందని, వ్యవసాయ శాఖ, పిఎసిఎస్ సిబ్బంది తెలిపారు. రైతులు అధైర్య పడకుండా యూరియా పంపిణీ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా సజావుగా జరిగేందుకు వ్యవసాయ శాఖ ఏడిఏ ఆధ్వర్యంలో రైతులకు ఇబ్బంది కలగకుండా మూడు కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలు అందించడం జరిగిందని పేర్కొన్నారు. యూరియా పంపిణీ రైతులకు అందుబాటులో ఉంచడం జరుగుతుంది అని రైతుల ఎవరు కూడా అధర్య పడకుండా ఉండాలని ఏవో భాను శ్రీ, ఏఈఓ రాకేష్, పిఎసిఎస్ సిబ్బంది సీఈవో భైరయ్య, సిబ్బంది బుస నవీన్ తెలిపారు.

## మాచారెడ్డి సొసైటీని ముట్టడిస్తాం..

## బిఆర్ఎస్ సీనియర్ నేత బుచ్చిరెడ్డి

రామారెడ్డి సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి). రైతుల ఆధ్వర్యంలో మాచారెడ్డి సొసైటీ ముట్టడిస్తాం మాచారెడ్డి మండలం నుండి రామారెడ్డి మండలంలో విలీనమైన ఏడు గ్రామపంచాయతీలకు యూరియా సరఫరా సరిగ్గా కావడం లేదు మాచారెడ్డి సొసైటీ చైర్మన్, మాచారెడ్డి సొసైటీ సిఇఓ గాని స్పందించడం లేదు ఈ గ్రామాల రైతులు మాచారెడ్డి సొసైటీ కి వెళితే యూరియా ఇవ్వడం లేదు రామారెడ్డి మండల కి వెళ్లాలని చెప్తున్నారు. అదే రామారెడ్డి సొసైటీ కి వెళితే మాచారెడ్డి సొసైటీ కి వెళ్లాలని చెప్తున్నారు..? ఈ రెండు సొసైటీల మధ్య ఏడు గ్రామాల రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారు. కావున ఇట్టి విషయంపై మాచారెడ్డి సొసైటీ చైర్మన్ సహకార సంఘం అధికారులు మరియు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి ఈ ఏడు గ్రామాలకు యూరియా సరఫరా ఆయే విధంగా చూడగలరని మనవి చేశారు. ఒకటి రెండు రోజులలో సరఫరా కాకపోతే బిఆర్ఎస్ పార్టీ తరపున, రైతుల ఆధ్వర్యంలో మాచారెడ్డి సొసైటీని ముట్టడిస్తాం ఇట్టి సమావేశం లో రామారెడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ బుచ్చిరెడ్డి, యూత్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రాజా గౌడ్, మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు రామ్ రెడ్డి, పాల్గొనడం జరిగింది.

## పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

**మున్సిపల్ కమిషనర్ మహేష్**



ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -10 (ప్రజా జ్యోతి).పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో సమసమాజ అభివృద్ధికి, కులమతాలకు అతీతంగా అందరూ పాటుపడాలని మున్సిపల్ కమిషనర్ మహేష్ అన్నారు. బుధవారం ఎల్లారెడ్డి పట్టణంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని పూలమాలలు వేసి వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, తెలంగాణ మలిదశ ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన ఘనత ఐలమ్మదేనని పేర్కొన్నారు.ఆమె స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, సాయికుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదం




కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి. కామారెడ్డి మండల పరిధిలోని నరసనపల్లి శివారులో నేషనల్ హైవే 44 పై హైదరాబాద్ వైపు వెళ్తున్న ఒక లారీ వేగంగా వచ్చి మేకల మందను మరియు ఇద్దరు వ్యక్తులను ఢీకొట్టగా, ఒక వ్యక్తి అక్కడికక్కడే మరణించినాడు. మరొక వ్యక్తి గాయపడగ అతన్ని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఈ ఇద్దరు వ్యక్తులది మహబూబ్నగర్ జిల్లా మరికల్ నివాసులు అని తెలిసింది. మృతుని పేరు రామప్ప.

## పలు కుటుంబాలకు పరామర్శ

## మాజీ జెడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి



రామారెడ్డి సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి). రామారెడ్డి మండల కేంద్రంలోని బాధిత కుటుంబాలను బుధవారం మాజీ జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి పరామర్శించడం జరిగింది. స్కూల్ తాండాకు చెందిన గంగవత్ పెంటయ్య తల్లి ఇటీవల కాలంలో పరమవదించారు. అదేవిధంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పడిగల దత్తు గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చింతకుంట కిషన్, బి పేట నర్సింలు, బొంపల్లి రాజేందర్,రగోతం రెడ్డి, సల్మాన్, కుమ్మరి శంకర్,మద్దికుంట దయానంద్,గంగావత్ రవీందర్, కాసిం, తిరుపతి నాయక్, తదితరులు పరామర్శించడం జరిగింది.



## గణేష్ నిమజ్జనం

కామారెడ్డి రూరల్ 10 సెప్టెంబర్ ప్రజా జ్యోతి కామారెడ్డి మండలం లోని చిన్న మల్లారెడ్డి గ్రామం లో బుధవారం గణేష్ శోభ యాత్రను విజయ వంతంగా శాంతి యుతంగా ప్రశాంత వాతావరణంలో యువజన సంఘాలు కుల సంఘాలు ప్రజలు తది తరులు ఘనంగా గణేష్ నిమజ్జనం శోభా యాత్రను విజయ వంతం చేశారు

## ఇస్రోజీవాడి లో చాకలి ఐలమ్మ వర్ధంతి

కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి. కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో బుధవారం ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రజక సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మదన్ శంకర్ ప్రణీత్ కానుకంటి సాయిలు సకలి కాశయ్య నర్సింలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

